

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
గురువారం | 2 అక్టోబర్ 2025
పేజీలు 8







# భళా పుల్లంపేట

స్వచ్ఛ హాస్టల్ గా రాష్ట్రస్థాయిలో గుర్తింపు -బాలుర వసతి గృహం కు స్వచ్ఛ హాస్టల్ అవార్డు,,

-నిత్యం హాస్టల్ అభివృద్ధికి కృషి చేస్తున్న వార్డెన్లు,,,

-ప్రభుత్వ హాస్టళ్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన వైనం,,,




**పుల్లంపేట, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంత నిధులు కేటాయించినా ఆ నిధులను ఖర్చు పెడుతూ తమ విధులను సక్రమంగా నెరవేరిస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చు అనేది పుల్లంపేట బాలుర సమీకృత హాస్టల్ వార్డెన్లు చూస్తే అర్ధమవుతుంది. రాష్ట్రస్థాయి స్వచ్ఛ హాస్టల్ గా సమీకృత బాలుర వసతి గృహము పుల్లంపేట ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పుల్లంపేట సమీకృత బాలుర వసతి గృహము రాష్ట్ర స్థాయి లో స్వచ్ఛ హాస్టల్ గా ఎంపిక అయినట్లు వసతి గృహ సంక్షేమ అధికారులు కిరణ్ తెలియజేయడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తూ ఈ అవార్డుకు మిగతా 2లో






# టక్కోలు అభివృద్ధికి కృషి చేస్తా

-టక్కోలు అరుంధతి వాడ రామాలయంనకు సీతారాముల వారి పంచలోహ విగ్రహాలు

- ఘన స్వాగతం పలికిన అరుంధతి వాడ గ్రామస్తులు, హారతులు పట్టిన మహిళలు

-సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన టిడిపి ఇంచార్జి

-ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతాం -టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు



**సిద్ధవటం, మేజర్ న్యూస్:** బుధవారం సిద్ధవటం మండలం టక్కోలు గ్రామపంచాయతీలో రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు సందడి చేశారు.ముందుగా టక్కోలులో ఆలయాన్ని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. రామాలయానికి సీతారాముల విగ్రహాలను అందజేశారు. మిగతా 2లో

# చమర్తిని మర్యాదపూర్వకంగా కలసిన పాపరాజుగారిపల్లి తెలుగు తమ్ముళ్లు


2లో

# మహిషాసుర మర్ధిని రూపంలో భద్రకాళి



**చిట్వేలి,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో దసరా బ్రహ్మోత్సవాలు అంబరాన్ని అంటాయి. బుధవారం, మహిషాసుర మర్ధని రూపంలో అమ్మవారు హత్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భద్రకాళి అమ్మవారి ప్రత్యేక రూపాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుంజయుడు, దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి అన్ని విధాల కంకర్యాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

# కార్యకర్తలకు అండగా నిలిచేందుకే డిజిటల్ బుక్

**- మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**



**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** వైసీపీ కార్యకర్తలకు అండగా నిలిచేందుకే వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్‌ను ఏర్పాటు చేశారని వైసీపీ పీఏసీ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు.బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన డిజిటల్ బుక్ పోస్టర్లతో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రెడ్‌బుక్ పేరిట వైసీపీ నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు,అరాచకాలు,వేధింపులు ఎక్కువైపోయాయని,వైసీపీ నాయకులు,కార్యకర్తలను వేధించడమే అజెండాగా కూటమి పాలన సాగుతోంది తప్ప ప్రజల సంక్షేమాన్ని, గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు.వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించిన డిజిటల్ బుక్ కార్యకర్తలకు శ్రీరామరక్షగా ఉంటుందన్నారు.కూటమి ప్రభుత్వం,పాలకుల ద్వారా వేధింపులు,అన్యాయాలకు గురైన వారు క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ బుక్ లో తమకు జరిగిన అన్యాయాన్ని నమోదు చేయాలని,దీనిపై ప్రభుత్వం వచ్చిన తర్వాత వేధించిన వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు.వేధింపులకు గురిచేసిన వారు ఎంతటి వారైనా,ఎక్కడున్నా తప్పించుకోలేరని,మూల్యం చెల్లించుకోవాల్సిందేనన్నారు.కూటమి ప్రభుత్వ పాలన పట్ల ఏడాదిన్నర కాలానికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి నెలకొందని, వైసీపీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు కూటమి పాలకుల వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నీళ్ల భాస్కర్,పులి శివారెడ్డి,అబ్దుల్ కలీమ్,కువైట్ ఇబ్రహీం,చంద్ర,విశ్వనాథ్, చలపతి,సురేష్ కుమార్ రెడ్డి,రాజబాబు,సతీష్,యూసఫ్,అమిన్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే

**- టిడిపి సీనియర్ నేత రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) ప్రశంసలు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని టిడిపి సీనియర్ నేత రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) పేర్కొన్నారు.బుధవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 33వ వార్డ్ చౌడేశ్వరి నగర్ 3-4 కనెక్టివిటీ లింక్ రోడ్డు పనులు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రామిశెట్టి కృష్ణ మాట్లాడుతూ ఓ వైపు నియోజకవర్గం అభివృద్ధి,మరోవైపు ప్రజాసంక్షేమం కోసం ఎమ్మెల్యే షాజహాన్ బాషా అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.ఆయన నేతృత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే జహా సారధ్యంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో 33వ వార్డ్ టీడీపీ సీనియర్ నాయకులు మోడెం సిద్దప్ప,టీడీపీ యూత్ నాయకులు రామిశెట్టి రెడ్డి కేశవ,గడ్డం సురేష్,గణేష్,రెడ్డి,ఉమాపతి పాల్గొన్నారు.

# భక్తులకు కాలింగ మర్దిని అలంకారంతో దర్శనం





రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వేకోడూరు స్థానిక ఆర్యవైశ్య సమాజంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యక పరమేశ్వరిదేవి మహిషాసుర మర్దిని అలంకారంతో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైల్వేకోడూరులోని ఆర్యవైశ్యులందరూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా మండలి ,ఆర్యవైశ్య సమాజం, కన్యకా పరమేశ్వరి దేవస్థానం సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

# చాముండేశ్వరి దేవిని దర్శించుకున్న టిడిపి నేత సుకుమార్ బాబు

## - ఘనంగా సన్మానించిన నాయకులు వేణుగోపాల్ రెడ్డి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు మండలం,చదళ్ల గ్రామంలో వెలసియున్న చాముండేశ్వరి దేవాలయాన్ని విశ్రాంత డిఎస్పి,తెలుగుదేశం సుకుమార్ బాబు బుధవారం సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు.ఇందులో భాగంగా జనసేన నాయకులు మరియు అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించాడమే కాకుండా మెమంటోను ఇచ్చి,ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ చాముండేశ్వరి దేవాలయం స్థాపించి, ఎంతోమందికి భక్తితత్వం అలవరచడమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వేణుగోపాల్ రెడ్డికి కలియుగదైవం వెంకటేశ్వర స్వామి అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని,భవిష్యత్తులో ఆయన రాజకీయ రంగంలో ఎన్నో పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవికుమార్ తెలుగుదేశం నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు బాబు,భరత్ భూషణ్,మాజీ కౌన్సిలర్ కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చమర్తిని మర్యాదపూర్వకంగా కలసిన పాపరాజుగారిపల్లి తెలుగు తమ్ముళ్లు

**రాజంపేట,మేజర్ న్యూస్:** బుధవారం రాజంపేట నియోజకవర్గం తన స్వగృహం నందు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజుని మర్యాదపూర్వకంగా ఫ్లవర్ బొకే అందించి సుండుపల్లి మండలం పొలిమేరపల్లి గ్రామపంచాయతీ పాపరాజుగారిపల్లి క్షత్రియులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి రామరాజు, మహేష్ రాజు, వెంకటరామరాజు, నాగరాజు, రెడ్డయ్య రాజు, అశోక్ రాజు, పురుషోత్తం రాజు, చంద్రశేఖర్ రాజు, రవికుమార్ రాజు, రెడ్డి ప్రకాష్ రాజు, పలువురు తెలుగు తమ్ముళ్లు కలవడం జరిగినది.







# టక్కోలు అభివృద్ధికి కృషి చేస్తా

**(మొదటి పేజీ తరువాయి)** అనంతరం నూతన రేషన్ షాపు ను ప్రారంభించారు.అనంతరం చమర్తి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి వస్తువుపై భారీగా రేట్లు పెంచి నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జీఎస్టీ రేట్లు తగ్గించి నెల నెల ప్రజలకు ప్రతి ఇంటికి 6000 నుండి15000 వేల రూపాయల ఆదాయ సమకూరుస్తున్నామని, వైసిపి ప్రభుత్వంలో విద్యుత్ బిల్లులు పది రెట్లు పెరిగితే కూటమి ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి గాడిలో పెట్టడం జరిగిందని, విద్యుత్ సంస్కరణల ఆదాయంలో నెంబర్ వన్ గా నిలపడంతో ప్రజలకు ట్రూ ఆఫ్ చార్జీలు తగ్గించిన ఘనత మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి దక్కుతుంది అంతేకాకుండా మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యలో ఎన్నో మార్పులు చేసి మెగా డీఎస్సీ అతి తక్కువ కాలంలోనే పూర్తి చేసిన ఘనత మన యువ నాయకులు నారా లోకేష్ కి దక్కుతుంది. కావున ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు ప్రజలు యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# భళా పుల్లంపేట

**(మొదటి పేజీ తరువాయి)**పుల్లంపేట బాలుర వసతి గృహం కు అర్హత ఉందని తెలియజేశారు.

**చుట్టూ పచ్చని చెట్లు, ఆహ్లాదకర వాతావరణం**

హాస్టల్ చుట్టుపక్కల పచ్చని చెట్లతో బృందావనం గార్డెన్ లా పరిసరాలను తయారు చేసి హాస్టల్ వార్డెన్లు ఇక్కడ ఉండే పిల్లలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఒక పార్కులో ఉన్నట్లు తయారు చేయడంలో సఫలీకృతమయ్యారు. అలాగే హాస్టల్లోపల ఎటువంటి అపరిశుభ్రత లేకుండా నిత్యం ఎంతో నీటిగా ప్రైవేటు హాస్టళ్లకు ధీటుగా నిర్వహించడం అభినందనీయం. అలాగే విద్యార్థుల కోసం వేడినీటి గీజర్లు, మంచినీటికోసం ఏర్పాట్లు, ఎప్పటికప్పుడు విద్యార్థుల కు కావాల్సిన సదుపాయాలు, అనారోగ్యం వస్తే సొంత ఖర్చులతో నైనా ప్రైవేట్ హాస్పిటల్లో చూపించే వార్డెన్లు, ప్రతినిత్యం పాఠశాలలో బోధన కంటే హాస్టల్లో మరింతగా బోధనలు చేయడం, విశాలమైన క్రీడా మైదానం, అన్నిటికీ తోడు వార్డెన్ల పనితీరు ఈ హాస్టల్కు మరింత మంచి పేరు తీసుకువస్తుంది. గతంలో ఇక్కడికి ఫుడ్ కమిషన్ చైర్మన్ వచ్చి కూడా పాఠశాలను వంటశాలను పాఠశాల పరిసరాలను పరిశీలించి శభాష్ అని తెలియజేశారంటే ఈ హాస్టల్ యొక్క గొప్పతనం అర్థం చేసుకోవచ్చు. చిన్న తప్పు ఉన్నా ఒప్పుకొని ఫుడ్ కమిషన్ చైర్మన్ చేతనే శభాష్ అనిపించుకున్న ఈ హాస్టల్ ఇప్పుడు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో ఉన్న అన్ని హాస్టల్ లు పుల్లంపేట బాలుర సమీకృత హాస్టల్ ను రోల్ మోడల్ గా తీసుకొని అభివృద్ధి చేస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందని పలువురు తెలియజేస్తున్నారు.



**ఆహా ఏమి రుచి ,, తినరా మైమరచి**

పుల్లంపేట బాలుర సమీకృత వసతి గృహంలో విద్యార్థులకు అందించే భోజనం అత్యంత రుచికరంగా, శుభ్రంగా ఉండడం, భోజనం తయారు చేసే వారు కూడా ఎంతో నాణ్యతతో విద్యార్థులకు వంటలు వండడం తో హాస్టల్లో వంటకాలు మహా రుచిగా ఉంటాయని అటు విద్యార్థులు ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడుతారు. మరి మెనూ ప్రకారమే కాకుండా విద్యార్థులకు ఇష్టమైన ఆహారాన్ని ఇచ్చేందుకు కూడా ఇక్కడి నిర్వహకులు సొంత డబ్బులు కూడా ఖర్చు పెట్టడం చూస్తుంటే పుల్లంపేట హాస్టల్లో ఉండే విద్యార్థుల కు ఇలాంటి వార్డెన్ లు దొరకడం అదృష్టమే అని చెప్పాలి. మొత్తానికి రాష్ట్రస్థాయిలో పుల్లంపేట హాస్టల్ కు గుర్తింపు రావడం పట్ల అటు అధికారులకు,ఇక్కడి ప్రజలకు కూడా గర్వకారణంగా మారింది.

**మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం,,,**

రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల తమకు చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చేసి దేశ స్థాయిలో పుల్లంపేట సమీకృత భవనం గుర్తింపు పొందేలా కృషి చేస్తామని, పచ్చని వాతావరణం లో ఇక్కడే కొన్ని కూరగాయలు పండిస్తున్నామని, భవిష్యత్తులో కిచెన్ గార్డెన్ లో హాస్టల్కు వాడే అన్నీ కూరగాయలతో పాటు, వివిధ రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలను కూడా ఏర్పాటుచేసి బృందావన వాతావరణం నెలకొల్పుతామని, అటు మంచి వాతావరణం ఇటు మంచి నడవడిక మంచి విద్యను అందిస్తూ రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు ఏర్పాటు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ ఆశయాలక అనుగుణంగా మరింత బాధ్యతగా పనిచేస్తామని హాస్టల్ వార్డెన్లు తెలియజేశారు.

## మహిషాసురవర్ధిని అలంకరణలో చౌడేశ్వరిదేవి



సంబేపల్లి మేజర్ న్యూస్ : మహిషాసుర వర్ధిని అలంకరణలో చౌడేశ్వరి దేవి భక్తులకు దర్శనం ఇచ్చారు .మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామం సిఎం కొత్తపల్లెలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో బుధవారం దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దసరా ఉత్సవాల ప్రారంభం నుండి నేటి వరకు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించారు. స్వాతంత్ర్య సమరయోధుడు కీశే బండారు గంగ్రాయుడు మనుమడు నిర్వాన్ రాయుడు ఆధ్వర్యంలో ఈ ఏడాది పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిరోజూ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దసరా ఉత్సవాలు అనుసంధానంగా ఆలయప్రాంగణం ఆధ్యాత్మికతతో నిండి, గ్రామం ఉత్సవోద్యమంగా మారింది. దేవరాయ నల్ల గంగమ్మ ఆలయంలో ఊటుపాలెంలోని అనంతపురమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

## పింఛన్ పంపిణీ చేసిన అధికారులు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వే కోడూరు మండలం స్థానిక కొత్త బజారులో అనగా మూడో వార్డులో గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్ చేతుల మీదుగా పింఛన్ పంపిణీ చేసిన అధికారులు ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రతి పేదవానికి భరోసాగా పింఛను సరైన టైంలో వృద్ధులకు ఆసరాగా నిలుస్తుంది అంటే దానికి కారణం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి కారణం. ప్రతి ఇంటికి పెద్ద కొడుకు లాగా నిలిచి వాళ్ళ కష్టాలను ఆదుకున్నాడని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## మిథున్ రెడ్డిని కలిసిన భరత్ రెడ్డి



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్: బెయిల్ పై విడుదలైన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నీ ఆయన నివాసంలో రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి కలిశారు. పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా భరత్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేసి మిథున్ రెడ్డిని జైలు పాలు చేయడం వలన కూటమి ప్రభుత్వం అల్ప సంతోషాన్ని పొందవచ్చని, కానీ అతి త్వరలోనే కడిగిన ముత్యంలా తమ నిజాయితీని నిరూపించుకుంటామని, అధికారంలోకి వచ్చినప్పుడల్లా పెద్దిరెడ్డి కుటుంబాన్ని వేధించడం ఆనవాయితీగా వచ్చిందని, అయితే ఈసారి మాత్రం వడ్డీతో సహా చెల్లిస్తామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గల్లా శ్రీనివాసులు, లవ్లూరి ప్రభాకర్, ఆజం, మంగళం శీను, పవన్ ,హంపి నారాయణ, రమణ, వెంకటేశు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## మండలంలో సజావుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

- ఎంపీడీవో అబ్దుల్ షుకూర్ వెల్లడి

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగిందని బి.కొత్తకోట ఎంపీడీవో అబ్దుల్ షుకూర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులైన లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యద ర్శుల చేత పంపిణీ చేయడం జరిగింద న్నారు. ప్రతి నెల మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శరవేగంగా నిర్వహిస్తున్నా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తూ అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను అందజేస్తుందన్నారు. పెన్షన్ల పంపిణీలో సిబ్బంది అలసత్వం వహించరాదన్నారు. సకాలంలో పెన్షన్లు అందించి వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.



# కురబల సహాయ, సహకారాలతో కనకదాస భవన నిర్మాణం

- కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్
- బోరుకు మోటారు,పైపులు,స్టాటర్ అందజేసినట్లు వెల్లడి



కురబలకోట,మేజర్ న్యూస్ : కురబలకోట మండలం,సర్కారు తోపు వద్ద ప్రధాన రహదారికి ఆనుకొని దాతలు గుడే పాపన్న,చెడే కొండప్ప,మేజారి ఎర్రప్ప,మేజారి గోపాల్ వారి వారసులు విరాళంగా అందించిన భూమిలో కురబల సహాయ,సహకారాలతో కనకదాస భవనాన్ని నిర్మిస్తున్నట్లు కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ పేర్కొన్నారు.ప్రస్తుతం భవనం నిర్మించే స్థలంలో వేసిన తాగునీటి బోరులో నీరు పడడంతో మోటారు,పైపులు,స్టాటర్ ఇతర పరికరాలను బుధవారం బెల్లె రెడ్డి ప్రసాద్ విరాళంగా అందజేశారు. అనంతరం పూజచేసి బోరునీటిని వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురబలు ఐకమత్యంతో ముందుకు సాగాలని,తద్వారా రాజకీయంగా,ఆర్థికంగా మరింత బలంగా తయారు కావాలన్నారు. దాతలు అందించిన భూమిలో కనకదాస భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని,ఈ భవన నిర్మాణానికి కురబలంతా చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కురబలు అధిక సంఖ్యలో జీవిస్తున్నారని వారి సంక్షేమానికి తనవంతు కృషిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా కురబ కులం నుండి ఎన్నికైన ఎమ్మెల్యే,ఎంపీ,మంత్రులను కలిసి జాతి అభ్యున్నతికి పాటుపడుతామన్నారు.కురబ కులస్తులు అన్నిరంగాల్లో అద్భుత ప్రగతి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కప్పల శ్రీరాములు,స్టోర్ రెడ్డెప్ప,గుడే శ్రీనివాసులు,చెడే సుధాకర్, తిమ్మరాయప్ప, కొప్పల నరసింహులు,బండి రెడ్డెప్ప,రామిరెడ్డి,రాజ్ కుమార్,కొప్పల హరినాథ్,బీసీ రాజేష్,కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: విజయదశమి పండుగ దుర్మార్గంపై ధర్మం సాధించిన మహావిజయానికి ప్రతీకగా నిలుస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. దసరా పండుగ శక్తి స్వరూపిణి దుర్గాదేవి మహిషా సురునిపై సాధించిన మహా విజయాన్ని స్మరించుకుంటూ ప్రజలలో ధైర్యం, విశ్వాసం, విజయ సంకల్పాన్ని బలపరిచే పర్వదినమన్నారు.లోకమాత ఆదిపరాశక్తి మహిషాసురుని సంహరించిన రోజే విజయదశమి. అది ఒక పురాణగాథ మాత్రమే కాదని, అది సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తినిచ్చే సందేశమన్నారు. దుష్టశక్తులపై శక్తి స్వరూపిణి విజయాన్ని సాధించినట్లే, ఈ రోజు ప్రతి వ్యక్తి తన జీవితంలో ఎదురయ్యే చెడు పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని, విజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తి శ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవాలని కోరారు. వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలతో రైతులు, ప్రజలు సుభిక్షంగా జీవించాలని, ఈ విజయ దశమి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐక్యత, శాంతి, కొత్త వెలుగులును నిలపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలను శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# జనసేన రాష్ట్ర అధినాయకత్వం చూపిన దారే మా దారి

-జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టిశెట్టి నాగేంద్ర
-జనసేన అధినేత స్ఫూర్తితో పార్టీలో చేరాం
-ఆనాల సునీల్ కుమార్




చిట్వేలి, మేజర్ న్యూస్: జనసేన పార్టీ అధినాయకత్వం చూపిన దారే మా దారి అని జనసేన పార్టీని మండలంలో అందరినీ కలుపుకొని పోయి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయడమే మా అధినాయకుడు మాకు ఇచ్చిన పిలుపుని ఆ పిలుపును గౌరవిస్తూ మేము ముందుకు వెళదామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ,వెల్లడించారు. బుధవారం, మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు అందరి జన సైనికుల కలయికతోనే సాధ్యమన్నారు. ఒకరికొకరు ఐకమత్యంగా ముందుకు నడిచి ప్రజల సమస్యల పరిష్కారం దిశగా జనసైనికులు ముందుకు వెళ్లాలని అప్పుడే ప్రజలను కూడా అభివృద్ధి వైపు తీసుకు వెళ్లేందుకు జనసైనికులు వారికృషి ఎక్కడికి పోతున్నారు. రాష్ట్ర నాయకత్వం ఎటువంటి సూచన ఇచ్చిన తప్పనిసరిగా పాటిస్తూ ముందుకు వెళ తున్నామన్నారు.

# కూటమి పాలనలో అర్హులందరికీ పెన్షన్ : దాసరిపల్లి కల్పనా రెడ్డి

ములకలచెరువు, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం,బి.కొత్తకోట మండలాల్లో బుధవారం తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అధికార సిబ్బంది స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కల్పనా రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు మన ప్రభుత్వంలో ప్రజాపక్షంగా పనులు జరుగుతున్నాయి ఇక మీదట కూడా ఇలానే ప్రజల పక్షంగా వారికి ఏ సమస్య కూడా తలెత్తకుండా ముందుగానే గ్రహించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు అధికారులు సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో వాటిని తీర్చి మన్ననులు పొందాలని నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేద్దామని మనకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని విధాలగా తోడ్పాటును అందజేస్తారని ప్రజాసంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు అందుతున్నాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విజయదశమి అందరి మనసుల్లో విజయం తీసుకురావాలి

▪ పెయింటర్ కార్మికులకు బట్టలు అందజేసిన ముక్కా రూపానంద రెడ్డి, పాటూరి శ్రీనివాసులు రెడ్డి ▪ పెయింటర్ మేస్త్రీ పెంచలయ్యను అభినందించిన నాయకులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్** : కార్మికుడిగా ఎదిగి ఒక మేస్త్రిగా మారి పెయింటింగ్ రంగంలో వందమంది కార్మికులను ఏర్పాటు చేసుకొని అందరూ పండుగ చేసుకోవాలన్న లక్ష్యంతో ప్రతి విజయదశమి రోజున తన తోటి కార్మికులకు పెయింటర్ మేస్త్రి పెంచలయ్య, చేపట్టిన కార్యక్రమం అభినందనీయమని కూడా చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ పాటూరి శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, లు అన్నారు. బుధవారం, స్థానిక భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో నీ కళ్యాణ పైంటర్ మేస్త్రి పెంచలయ్య, మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి పెయింటర్ కార్మికులకు పెంచలయ్య అందిస్తున్నబట్టలపంపిణీలుపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం ఉండాలన్న లక్ష్యాన్ని తీసుకొని తోటి కార్మికులకు సహకారం అందిస్తూ ప్రతి పండుగ మన పండుగ అని భావించి పెంచలయ్య అందిస్తున్న మహత్తరమైన వస్త్ర దాన కార్యక్రమం అభినందనీయమన్నారు. పది సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తూ 100 మంది కార్మికులకు చేయూతగా నిలిచిన సందర్భంగా ఈ కార్యక్రమంలోమేముకూడా పాల్గొనడం గర్వించదగ్గ విషయం అన్నారు. అనంతరం విచ్చేసిన నాయకు లందరికీ పెంచల య్య, శాలువాలు కప్పి పూలమా లలు వేసి ఘనంగా సత్కరించారు. పెయింటర్ కార్మికులకు సాయం త్రం అల్పాహార విందు పెంచలయ్య, ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాదాసు నరసింహ, చంగల్ రాయుడు యాదవ్, పెంచల్‌రెడ్డి,తిమ్మయ్యగారి పల్లి నరసింహనా యుడు,మాజీఎంపీటీసీశివకుమార్ రాజు, చౌడ వరం మురళి రెడ్డి, బొంతల శివ నాగేశ్వరరావు, మాదినేని రాజా, కావేరి అవినాష్, పెయింటర్ పెంచలయ్య, మేస్త్రి కుటుంబ సభ్యులు పెయింటర్ కార్మికులు కూటమి నాయకులుపాల్గొన్నారు.

# రేషన్ కార్డు కోసం డీలర్‌ను సంప్రదించండి:తహశీల్దార్ అమర్నాథ్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు తమ రేషన్ డీలర్ వద్ద తీసుకోవాలని కార్డు తీసుకోకుండా ఉన్నవారికి రైల్వేకోడూరు తహసీల్దార్ కోనేటి అమర్నాథ్ బుధవారం సూచించారు. గత పది రోజులుగా నూతన కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఇంకా తీసుకోలేని లబ్ధిదారులకు డీలర్లు వచ్చినప్పుడు లేని వారికి కార్డులు పొందని లబ్ధిదారులకు తమ డీలర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. స్మార్ట్ కార్డు అందని వారికి త్వరలో కార్డులు అందజేయబడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్డుల విషయంలో అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.



# డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్లును ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్యాయానికి గురవుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లును ఆవిష్కరించిన అనంతరం విద్యార్థి విభాగం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించి తర్వాత కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరెవరైతే వైయస్సార్సీపి కార్యకర్తలను ఇబ్బందు పెడుతున్నారని తెలిసినా వారందరి పేర్లను డిజిటల్ బుక్ లో ఎక్కించి 2029 వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన మరుసటి దినంనుంచి వారందరి పైన తగు చర్యలు తీసుకొని వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు న్యాయం చేకూర్చే విధంగా జగనన్న 2.0 ఉంటుందని రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి కార్యకర్తకు న్యాయం జరిగేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని ఎవరూ కూడా ఆధైర్యపడవద్దు అని ఎవ్వరికిఏకష్టంవచ్చినా24 గంటలు అందుబాటులో ఉంటానని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్లశ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ నందా బాల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు మందల నాగేంద్ర వెంకట్ రెడ్డి సర్పంచ్‌చెంగల్‌రెడ్డి శ్రీరామ్ వినోద్ బుడిగి శివయ్య పట్టణ అధ్యక్షుడు రమేష్ ఎంపీటీసీ ఆంజనేయులుమహిళలుసంగరాజు మల్లిశ్వరి, పుష్పలత నారాయణమ్మ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు యువకులు నాయకులు తదితరులు భారీగా పాల్గొన్నారు.



# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కస్తూరి ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలంలోని కే.బుడుగుంట పల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ ధర్మకర్త, ఆలయ కమిటీ సభ్యులు మరియు కూటమి నాయకుల ఆహ్వానం మేరకు శ్రీ దేవి భూదేవి సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త మచినేని విశ్వేశ్వర నాయుడు. అనంతరం కస్తూరి విశ్వనాథ నాయుడుని మాచినేని విశ్వేశ్వర నాయుడుని ఘనంగా సన్మానించిన ఆలయ అర్చకులు. ఈ సందర్భంగా కస్తూరి విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏటా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరం. రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మన బుడుగుంట పల్లి గ్రామం నందు నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంనందుప్రత్యేకపూజలునిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఒక మారుమూల గ్రామం నందు పట్టణాలలో నిర్మించిన విధంగా ఇక్కడ నిర్మించిన ఆలయ ధర్మకర్త దేసూరి సుబ్రహ్మణ్యంని నేను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. అంతేకాకుండా ఒక చిన్న గ్రామంలో ఇప్పుడుండే ఖర్చులు రీత్యా పేద ప్రజలకు ఉచితంగా కళ్యాణ మండపం నిర్మించడం చాలా గర్వించదగ్గ విషయం. అలాగే దేసూరిసుబ్రహ్మణ్యంకిభార్యమహేశ్వరికి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడు తో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు , యూనిట్ ఇంచార్జ్ సిద్దేశ్వర, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వర, మణి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లక్ష్మయ్య, ఆర్ టి ఎస్ కోఆర్డినేటర్ తుంగా నవీన్ కుమార్, రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగ కార్యదర్శి కస్తూరి శ్రీధర్, యువ నాయకులు ఏదోటిసత్య, తేజ తదితర నాయకులు పాల్గొన్నారు.







# ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేసిన ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : ప్రజల వద్దకే ప్రభుత్వం లబ్ధిదారుల ఇళ్లకి వెళ్ళి స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ పార్టీ ఇంచార్జ ముక్కా రూపానంద రెడ్డి.ఓబులువారిపల్లి మండలం ముక్కవారిపల్లి పంచాయతీ పరిధిలో రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి స్వయంగా లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేశారు.ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా అందించడం తన ప్రధాన కర్తవ్యమని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ప్రజల సమస్యలపై సమయానుకూల చర్యలు తీసుకొని పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. స్థానికులు ముక్కా రూపానంద రెడ్డి ప్రజాసేవనుఅభినందిస్తూ,ప్రజలతోకలిసిమెలిసి పనిచేస్తున్న నాయకత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.



# ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## ఎంపీడీవో సుజాతమ్మ



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ప్రతిష్టత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాతమ్మ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు అక్టోబర్ఒకటోతేదీనపెద్దకొత్తపల్లిలోకార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్. చెరువు సంఘం వైస్ చైర్మన్.కట్టయానదయ్యపాల్గొనిపించన్లకార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మెగా డిఎస్‌సిలో భాగంగా శెట్టిగుంటలో హ్యాట్రిక్

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం సెట్టిగుంటలో మధుసూదన్ , సుభాన్, షెర్ఫినిష, అను ముగ్గురు ఉపాధ్యాయులు ఎన్నికవ్వడం పట్ల గ్రామప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, ఇందులో భాగంగా కోడూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ నాగినేని బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో సచివాలయ సిబ్బంది తో కలిసి ముఖ్య అతిథిగా డిపిఓ రాధమ్మ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. దేశంలో ఎంత గొప్ప వ్యక్తి నిర్మాణం జరిగినా ఏపీజే అబ్దుల్ కలాం"మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా" అయ్యాడు అంటే కూడా గురువు మూలం అని బాల సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిగుంట సెక్రటరీ శివప్ప , సాలపక్షి చంద్రశేఖర్, యర్రగుంట్ల నీలకంఠయ్య, ఎస్ వి గోపాలయ్య, సుకుర్, ఖలీల్, కోలా శంకర్, సుబ్రహ్మణ్యం, కోలా ఆంజనేయులు , సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో శరవేగంగా అభివృద్ధి పనులు

▪ ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి ▪ మండలంలో రూ.1.20 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెడు తోందని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.బుధవారం మండలంలో రూ. 1.20 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి అర్హులైన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు.మండలం ఈశ్వరమ్మ కాలనీ,కోళ్ల బైలు పంచాయతీలో దాదాపు రూ.కోటి 20 లక్షల రూపాయల మంజూరైన సిసి రోడ్లకు భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యం.షాజహాన్ బాషాకు కోళ్లబైలు పంచాయతీ ఇంచార్జ్ రాటకొండ శ్రీనివాసులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ఈ పంచాయతీలని ఎంత మాత్రం అభివృద్ధి చేయలేద న్నారు.దాదాపు మధ్యతరగతి కుటుంబాలంతా ఈ పంచాయతీలో నివసిస్తున్నాయని,కావున అభివృద్దే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పంచాయతీలకు మూడు కోట్ల రూపా యలతో సిసి రోడ్లు,త్రాగునీటి,బోర్లు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాని దేనన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందని కొనియాడారు.అనంతరం కోళ్లబై లు ఇన్చార్జ్ రాటకొండ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేకచొరవచూపుతున్నారన్నారు.ఇందుకు తగి నన్ని నిధులు కేటాయిస్తున్నారని,తద్వారా పంచా యతీలో సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్ రెడ్డి,రమేష్ రెడ్డి,రెడ్డి రాయల్,చల్లా చలపతి పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

– 5వ వార్డు టిడిపి ఇంచార్జి కొప్పల హరినాథ్ వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలో 5వ వార్డులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం పండుగ వాతా వరణంలో జరిగింది.ఐదవ వార్డు ఇంచార్జ్ కొప్పుల హరినాథ్,మున్సిపాలిటీ 34వ యూనిట్ ఇన్చార్జ్ కదిరి రాజ్ కుమార్ లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు.ఎమ్మెల్యే షాజహాన్‌బాషా నియో జకవర్గం అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నా రని,అర్హులైన వారందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియా డారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల అవగాహన పెంచుకోవా లని,ప్రతినెల 1వ తారీఖున వృద్ధులు,వికలాం గులు,వితంతువులకు సచివాల యం సిబ్బందితో కలిసి పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకు పోతోందన్నారు. ఎమ్మెల్యే జహా సహాయ,సహకారాలతో ఐదవ



వార్డును అన్నివిధాల అభివృద్ధి చేస్తామని,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# భరతజాతి గుండె చప్పుడు మహాత్మా గాంధీ

మహనీయుల బాటలో ప్రతి ఒక్కరూ నడిచి వారి ఆశయ సాధనకు కృషి చేయాలి – వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



భరతిజాతి గుండె చప్పుడు మహాత్మా గాంధీ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సత్యము, అహింసలు గాంధీజీ నమ్మిన సిద్ధాంతా లని,సహాయ నిరాకరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలని,కొళాయికట్టి , చేత కర్ర పట్టి ,నూలు ఒడికి, మురికి వాడలు శుభ్రం చేసి,అన్నీ మతాలు ఒక్కటేననిచాటిచెప్పిరవిఅస్తమించని బ్రిటీష్ సామ్రా జ్య పాలనకు చమరగీతం పాడారన్నారు.అజాత శత్రువు లాల్ బహదూర్ శాస్త్రి : లాల్ బహదూర్ శాస్త్రి దేశ రెండవ ప్రధానిగా భారతీ యుల హృద యాలలోనిలిచినఅమరజీవి అని అన్నారు. దేశానికి జై జవాన్ జై కిసాన్ అనే నినా దాన్ని అందించా రన్నారు.అత శత్రువుగా పేరు పొందిన ఆయననే పదవులు వరించా యన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రీలదేశభక్తి, చిత్తశుద్ధి, నిజా యితీ,సేవా భావాలుఅందరికీ ఆదర్శంకావాలని ఆకాంక్షించారు. ఆ మహనీయుల అడుగుజాడల్లో నడచి వారి ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూకృషి చేయాలనికోరారు.గాంధీజీకలలుకన్న గ్రామస్వ రాజ్యానికిగత జగన్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సచివాల య వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోం దన్నారు. తమ హయాంలోపట్టణంలోనికలెక్టరేట్ వద్దగాంధీజీ విగ్రహంతోపాటుజాతీయ రహదారిపై మహనీ యులవిగ్రహాలనుఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఆ మహనీయుల జయంతుల సంద ర్భంగా శ్రీకాంత్ రెడ్డి నివాళులు అర్పించారు.

# జీఎస్టీ 2.0 వ్యవసాయ రంగానికి లాభదాయకం

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్** : ఒంటిమిట్ట మండలం వ్యవసాయ రంగానికి ఊరట కలిగించే విధంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నెక్స్ జివిస్టి 2.0 పేరుతో కీలక నిర్ణయం తీసుకుందని మండల వ్యవసాయ అధికారిణి ఎన్ మంజుల రాణి తెలి పారు. బుధవారం ఒంటిమిట్ట మండలం ఆర్ఎస్కే లో నెక్స్ 2.0 కార్యక్రమానికి సంబంధించి ఎగ్జిబిషన్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీగీతాదేవి ,ఎంపీడీవో, సుజాతమ్మ. వెటర్నరీ, హార్టికల్చర్, సెరికల్చర్ ఏపీఎంఐపితో పాటు ఇతర విభాగాల మండల అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవ సాయం,జౌళి,ఎరువులు,మత్స్య పరిశ్రమ, తేనెటీగల పెంపకం, సోలార్‌పరికరాలు, ఆహార శుద్ధి



రంగాలపై ఇప్పటి వరకు అమల్లో ఉన్న జివిస్టి రేట్లు గణనీయంగా తగ్గించబడ్డాయ న్నారు.ఈ నిర్ణయం రైతులకు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ లకు కొత్త ఊపిరి నింపనుందని చెప్పారు.కొత్త జివిస్టి రేటు రైతులకు లాభమని ఎరువులు,వ్యవ సాయ పరికరాలు వంటి కీలకమైన ఇన్పుట్‌లపై జివిస్టి తగ్గించడంతో రైతులకు ఉత్పత్తి వ్యయం తగ్గనుం దన్నారు.అంతేకాకుండా ఇన్వర్టెడ్ డ్యూటీ నిర్మాణం సవరణతో ఎరువులు, మానవ నిర్మితఫైబర్,సల్ఫ్యూరిక్/నైట్రేట్‌ఆమ్లం, అమ్మోని యా వంటి ప్రధాన ఉత్పత్తులు తక్కువ ధరలకు అందుబాటు లోకి వస్తాయన్నారు. ఇది రైతులకు మాత్రమే కాక ఎమ్మెస్ ఎం ఈ పరిశ్రమలకు కూడా గణనీయంగా సహాయంచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్ .పి.ఎన్. ఎఫ్ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిషాసురవర్ధిని అలంకరణలో చౌడేశ్వరిదేవి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మహిషాసుర వర్ధిని అలంకరణలో చౌడేశ్వరి దేవి భక్తులకు దర్శనం ఇచ్చారు .మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామంసిఎం కొత్తపల్లెలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో బుధవారం దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వ హించారు. దసరా ఉత్సవాల ప్రారం భం నుండి నేటి వరకు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించారు. స్వాతంత్ర్య సమరయోధుడు కీ శే బండారు గంగ్రాయుడు మనుమడు నిర్వాన్ రాయుడు ఆధ్వర్యంలో ఈ ఏడాది పూజా కార్యక్రమాలు నిర్వహించి నట్లు తెలిపారు . ప్రతిరోజూ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దసరా ఉత్సవాలు అనుసంధానంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో నిండి, గ్రామం ఉత్సవోధ్యమంగా మారింది. దేవరాయ నల్ల గంగమ్మ ఆలయంలో ఊటుపాలెంలోని అనంతపురమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

# రాయచోటి నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

– రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** దుర్గామాత మహిషాసురుని సంహరించి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయ చోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసిప్రసాద్ బాబు అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజిస్తారని పదవరోజు దశమితో విజయానికి సంకే తంగా దసరా పండుగను ఆనందోత్సాహాలతో జరుపు కుంటారన్నారు. ఈ దసరా పండుగ అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం ప్రజలందరికి ధనం,ధ్యానం,ధైర్యం,అభయం, విజయం, ఆరోగ్యం,విద్య, సంతానం, సౌభా గ్యం, ఆయుః ఆరోగ్యాలను కలుగజేయాలని ప్రసాద్ బాబు ఆకాంక్షించారు.

# రీ-సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

గ్రామసభలు నిర్వహించిన రెవెన్యూ శాఖ




**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా రామసముద్రం, అప్పయ్యరాజుపేట, దలవాయిపల్లి మరియు రంగంపల్లి గ్రామ పంచాయతీలలో గ్రామసభలు మరియు ర్యాలీలను రెవెన్యూ శాఖ నిర్వహించింది.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ, గ్రామాల్లో జరుగుతున్న భూ సమగ్ర రీ-సర్వేలో భూమి కలిగి ఉన్న రైతులు ప్రభుత్వం తలపెట్టిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ సర్వే ద్వారా భూములకు స్పష్టమైన గుర్తింపు లభించి, భవిష్యత్తులో ఎటువంటి వివాదాలు ఎదుర్కోనవసరం రాదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో గంగాధర్,సర్వేయర్ శ్రీలేఖ, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## రెడ్డివారిపల్లె బ్రిడ్జి పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు:గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలో 13 కోట్ల రూపాయలతో శాంక్షన్ అయిన రెడ్డివారి పల్లి హైలెవెల్ బ్రిడ్జి పనులను మధ్యాహ్నం పరిశీలించి వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకుఅందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ పాములపాటి ప్రసాద్ నాయుడుకు సుచించిన వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచ్ శివయ్య, రామకృష్ణ,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, స్టేట్ఎగ్జిక్యూటివ్‌మెంబర్‌నందా బాల, మందల నాగేంద్ర, కృష్ణారెడ్డి,ఎంపీటీసీ ఆంజనేయులు,సిద్దయ్య, తుమ్మల సురేష్, రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు..



**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండలంలోని దిగువపల్లి పంచాయతీలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ కు నిప్పు పెట్టి కాల్చి వేశారని దిగువపల్లికి చెందిన బి దయానంద రెడ్డి బుధవారం పెద్దమండ్యం పోలీసులు ఫిర్యాదు చేశాడు, ఫిర్యాదు మేరకు వివరాలు తన వ్యవసాయం కోసం ట్రాక్టర్ ను కొనుగోలు చేసి తన నివాసం ఉంటున్నఇంటికి సమీపంలో పొలం వద్ద టాక్టర్ ఉంచాడు, అయితే అర్ధరాత్రి సమయంలోగుర్తుతెలియనివ్యక్తులు తన టాక్టర్‌కు నిప్పు పెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు తంబళ్లపల్లె ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి సూచనలు మేరకు ఏఎస్ఐ ఇసాక్ కేసు నమోదు చేసి సంఘటన స్థలానికి డాగ్ స్క్వాడ్, క్లూ టీం, ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ చేరుకొని పర్యవేక్షించారు.

## బడుగులకు అండా ఎన్టీఆర్ భరోసా పింఛన్

### టీడీపీ నాయకులు ఆనంద రెడ్డి

**కలకడ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించడం నిరుపేదలకు ఆర్థికంగా అండగా నిలబడడం కోసం ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అమలు చేస్తుందని కలకడ మండల టిడిపి నాయకులు ఆనంద రెడ్డి తెలిపారు.బుధవారం గుడిబండ పంచాయతీలో ఈ పథకం కు అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న అర్హులైన ప్రతి పెన్షన్ అర్హదారులకు ఇంటింటికి తిరిగి పెన్షన్ అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది జేఎల్ఎం వెంకటేష్ వీఆర్వో నరసమ్మ, ఏఎన్ఎం లక్ష్మి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# చిరంజీవిపై ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం

- వాటిని వెనక్కి తీసుకుని భేషరతుగా క్షమాపణ చెప్పాలి
- ఏపీలో కుటమి ప్రభుత్వం ఏర్పాటులో మెగా కుటుంబం పాత్ర క్రియాశీలకం
- కాపు సమాఖ్య యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయల్ గని



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** శాసనసభ సమావేశాల్లో హిందూపురం ఎమ్మెల్యే,చలనచిత్ర కథానాయకుడు బాలకృష్ణ మెగాస్టార్ చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలు కాపుల మనోభావాలు దెబ్బతిసేలా ఉన్నాయని అఖిల భారత కాపు సమాఖ్య యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయల్ గని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.బుధవారం మదనపల్లిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిరంజీవిపై బాలకృష్ణచేసినవ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అప్పుడే కాపులు మనోభావాలను గౌరవించినట్లు అవు తుందనన్నారు.రాష్ట్రంలో 27 శాతం జనాబా కలిగిన కావులకు మెగాస్టార్ చిరంజీవి గాడ్ పాదర్ అన్నారు.శ్రీకృష్ణదేవరాయులు,బెజవాడ బెబ్బులి వంగవీటి రంగా తర్వాత కాపులు చిరంజీవిని ఎక్కువగా అభిమానిస్తారనే విషయాన్ని ఆయన గుర్తుచేశారు.బాలకృష్ణవ్యాఖ్యలునేడు రాష్ట్ర వ్యాప్తంగా కాపుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిందని గుర్తుచేశారు.అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుండి తొలగించాలని కోరారు.బాలకృష్ణ తన సోదరిపై అసెంబ్లీ సాక్షిగా వైసిపి నాయకులు అవమానకరంగా వ్యాఖ్యలు చేసినప్పుడు స్పందించని వ్యక్తి నేడు చిరంజీవిపై మాట్లాడటం సమంజసంకాదనిపేర్కొన్నారు.రాష్ట్రంలో మెగా కుటుంబం అండగా నిలవడం వల్లనే కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు చిరంజీవి అనే విషయాన్ని కూడ పరిగణలోకి తీసు కోకపోవడం బాధాకరమన్నారు.దీనిపై బాలకృష్ణ స్పందిస్తే ఆయన గౌరవం ఎప్పటికిఅలాగే ఉంటుందని లేనిపక్షంలో మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు.బలిజ సంఘం నాయకులు వెంకట కుమార్ రాయల్ మాట్లాడుతూ కాపుల ఆరాధ్య దైవం చిరంజీవిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు సమంజసం కావని,వీటిని వెనక్కి తీసుకుంటే ఆయన గౌరవం మరింత పెరుగుతుందన్నారు.ఏపిలో అత్యధిక జనాభా కలిగిన కాపుల మనోభావాలను గుర్తించాలని కోరారు.

# ఫుట్ బాల్ క్రీడలో శ్రీ విద్యా వికాస్ విద్యార్థి అద్భుత ప్రతిభ

### – రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన వి.కార్తీక్ – అభినందించిన కళాశాల కరస్పాండెంట్ ఇర్రి శివశంకర్





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఫుట్ బాల్ క్రీడలో మదనపల్లి పట్టణంలోని శ్రీ విద్యా వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికై సత్తాచాటాడు.ఈ నేపథ్యంలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ ఇర్రి శివశంకర్,కోచ్ బాలాజీల ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివ శంకర్ మాట్లాడుతూ మా కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయసంవత్సరం ఎంపీసీ చదువుతున్న వి.కార్తీక్ ఎస్.జి.ఎఫ్ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణన్నారు.మా కళాశాల నందు విద్యారులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యా బోధనతోపాటు క్రీడలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు.వి.కార్తీక్ భవిష్యత్తులో జాతీయస్థాయి ఫుట్ బాల్ జట్టుకు ఎంపికై మదనపల్లి,ఏపీ పేరు ప్రతిష్టలు పెంచాలని ఆకాంక్షించారు.అనంతరం కోచ్ బాలాజీ మాట్లాడుతూ ఎస్.జి.ఎఫ్ ఫుట్ బాల్ పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల నుండి మదనపల్లె నుండి వి.కార్తీక్ మరియు చిత్తూరు నుండి జాకబ్ అనే విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ జట్టుకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు.ఇందుకు పీడీలు అన్వర్ బాషా,నరేష్ కుమార్,మహేంద్ర నాయక్, మురళీధర్,మహేంద్రలు సహకారం ఎంతో ఉందన్నారు.అక్టోబర్ 6వ తేదీ నుండి జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో జరిగే అంతరాష్ట్ర ఫుట్ బాల్ పోటీలలో ఈ విద్యార్థులు ఏపీ జట్టు తరపున ఆడుతారన్నారు.ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో రాణించి ఉమ్మడి చిత్తూరు జిల్లాల కీర్తిప్రతిష్టలు పెంచాలన్నారు.భవిష్యత్తులో మరింత మందిని ఫుట్ బాల్ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే తన సంకల్పమన్నారు.అనంతరంవిద్యార్థికార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ జట్టుకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.తన ఎంపిక వెనుక శ్రీ విద్యా వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్,అధ్యాపకులు మరియు కోచ్ బాలాజీ కృషి ఎంతోఉందన్నారు.ఇదేస్ఫూర్తితో రాష్ట్రస్థాయి పోటీలలో రాణిస్తానని సదరు ధీమా వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమంలోకళాశాలడైరెక్టర్ఎస్.రెడ్డెప్ప నాయుడు,వై.గుణకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ లబ్ధిదారులలో వెలుగులు నింపుతున్న కూటమి సర్కార్

### – ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ వేళ నాగూర్ వలి హర్షం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీలోని పెన్షనుదారులకు కూటమి ప్రభుత్వం దసరా కానుకను అందించిందని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) హర్షం వ్యక్తం చేశారు.బుధవారం 14వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు ఆయన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు.ప్రతి నెల ఒకటో తారీఖున ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించి అవ్వ, తాతలు, వితంతువులు,దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు.పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఏపీ దేశానికే ఆదర్శమన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీ,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఆయన కొనియాడారు.అదేవిధంగా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.ఆ దుర్గా మాత ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని తద్వారా ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## 15 వేల వరకు పెన్షన్ కూటమి ప్రభుత్వం కె సాధ్యం

### టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్



**నందలూరు మేజర్‌న్యూస్ :** దేశంలోనే 4 వేల రూపాయలు నుండి 15 వేల వరకు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం మే అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు ఈ సందర్భంగా బుధవారం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లను నందలూరు గ్రామంలోని దుర్గాపురం లో సచివాలయం సిబ్బందితో కలిసి టిడిపి రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు సూచన మేరకు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ పెన్షన్ పంపిణీ చేశారన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకటో తారీకు అనగానే ఒక పండగ వాతావరణం కనబడుతుందని ఉదయం 6 గంటల నుండి సచివాలయం సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు వివిధ పెన్షన్లను అద్భుతంగా సచివాలయం సిబ్బంది పనితీరు ఉందన్నారు వైకాపా నాయకులు మాత్రం విషం చిమ్ముతూ పెన్షన్లను తొలగిస్తున్నారని పెన్షన్ దారులలో ఆందోళన కలిగిస్తున్నారు. వైకాపా ప్రభుత్వంలో అనేక అక్రమ పెన్షన్లను నమోదు చేశారని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఒక్క అర్హులకి పెన్షన్ ఇవ్వాలని లక్ష్యంతో ఉన్నారని దొంగ పింఛన్లు తీసే కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి సుబ్రహ్మణ్యం,ఆవులరమేష్,గంగాధర్ పాల్గొన్నారు.

# వెలుగు పాఠశాలలో వేడుకగా వయోవృద్ధుల దినోత్సవం

– ముఖ్యఅతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి – డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ ఘనసన్మానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వయోవృద్ధుల సమస్యల పరిష్కారం చేయడానికి ప్రాధాన్యతని స్తామని మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి స్పష్టం చేశారు.బుధవారం అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థ ప్రాంగణంలో ప్రపంచ ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి హాజరు కాగా గౌరవ అతిథులుగా నియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎన్.మునిగోపాల కృష్ణ,అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మునిరత్నం,వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి,చైతన్యసేవా అధ్యక్షులు సంస్థ ఆనందన్లు హాజరు కావడం జరిగింది.ఇందులో భాగంగా సంస్థ ప్రాంగణంలో సేవా సదన్ కమ్యూనిటీ హాలుని సబ్ కలెక్టర్ ప్రారంబించారు.అనంతరం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్క రించుకుని పలువురు సీనియర్ సిటిజన్లను, జ్ఞాపిక,ప్రశంసా పత్రం,శాలువాతో సన్మానిం చారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కోసం ప్రభుత్వం ప్రత్యేక హక్కులను రూపొందించడం జరిగిందని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వయోవృద్ధులకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిం చడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సీనియర్ సిటిజన్స్ చట్టాలపైన అందరూ సంపూర్ణ అవగాహన పెంచుకోవాలన్నారు.జీవితాన్ని అవ పోసన పట్టిన పెద్దలను నేడు సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. డాక్టర్ ఎన్. మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ తాను రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో సీనియర్ సిటిజన్స్ సమస్యలపైన



గళమెత్తి హక్కులు సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు.అలాగే ప్రత్యే క కమిషన్ ఏర్పాటు చేసి న్యాయం చేయ డంతో పాటు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు.వెలుగు సంస్థ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నేడు వయోవృద్ధుల దినోత్సవం తమ సంస్థలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను బిడ్డలు పోషించాల్సిన బాధ్యత తీసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోవయోవృద్ధులువెలుగు సంస్థ సిబ్బంది,వెలుగు వృద్ధాశ్రమం సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ధనికులు చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్దేశం

మూలపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ – మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం మూలపల్లె గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అవ్వ తాతలకు ప్రతినెలా అందిస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బుధవారం ఉదయం మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మామిడి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలపై చంద్రబాబుకు ప్రేమతో నిరుపేదలను ధనికులు చేయడమే మా కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు .మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే తెల్లవారక ముందే ప్రతి ఇంటి తలుపు తట్టి అర్హులైన వారికి పింఛన్ అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు మామిడి



రమణారెడ్డి, వీఆర్వో గౌస్ పీర్, పంచాయతీ కార్యదర్శి రియాజ్, స్థానిక టిడిపి నాయకులు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిన వేళ లబ్ధిదారుల్లో ఆనంద హేళ

– టిడిపి సీనియర్ నాయకులు సుకుమార్ బాబు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిన వేళ లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు పేర్కొన్నారు.బుధవారం పుంగనూరు పట్టణం, హైస్కూల్ వీధి పరిధిలోని లబ్ధిదారులకు ఆయన పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ నిరుపేదల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపు తోందన్నారు.దేశంలో ఏ రాష్ట్రము ఇంత పెద్ద మొత్తంలో సంక్షేమ పథకాలను అమలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని అన్నరంగాల్లో అభివృద్ధి పథంలో నడిఎ స్తున్నారని కొనియాడారు.ఆయన పాలనలో రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమంలో ముం దంజలో నిలవాలని ఆకాంక్షించారు .అనంతరం పెన్షనర్లు జయమ్మ, రాజేశ్వరి,మెహతాజ్,విజయ కుమారి, రాజేశ్వ రమ్మ, కాంతమ్మ,సరోజమ్మలు మాట్లాడుతూ మా ఇన్చార్జ్ సుకుమార్ బాబు ప్రతినెలా ఒకటో తేదీ పెన్షన్లతోపాటు టిఫిన్, పండ్లు, బ్రెడ్లు అందించి మాకడుపునింపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సహాయంతోపాటు సుకుమార్ బాబు ఎదో ఒక సహాయం చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు.ఇటువంటి నాయకుడికి మంచి పదవిని అప్పచెబితే ప్రజలకు మరింత సేవ చేస్తారని వారు వెల్లడించారు.మా ఆశీస్సులు ఆయనకు ఎల్లప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు.

# అభివృద్ధిని అడ్డుకోవడమే వైసిపి కౌన్సిలర్ల అజెండా

ఎమ్మెల్యేని సమన్వయం చేసుకోవడంలో కౌన్సిల్ విఫలం – టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ విమర్శలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి మున్సిపాలిటీ ఏ–గ్రేడుగా అవతరించి,దాదాపు రెండు లక్షల జనాభాతో విస్తరించింది.అయితే 2021లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అప్పటి వైసిపి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల నామినేషన్లు చించివేయడం, భయభ్రాంతులకు గురిచేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి మున్సిపాలిటీని కైవసం చేసుకుందన్నారు.అయితే పేరుకే కౌన్సిల్ ఏర్పడింది తప్ప, మదనపల్లి పట్టణ అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు.తూతూ మంత్రంగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించడం, అభివృద్ధిని విస్మరించడం షరా మామూలైపోయింది.అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించడం,మదనపల్లి ఎమ్మెల్యేగా ప్రజా నాయకుడు షాజహాన్ బాషా ఎన్నికయ్యారన్నారు.ఆయన బాధ్యతలు చేపట్టి 15 నెలలు పూర్తయిందని,ఆయనతో కలిసి పని చేయడంలో కౌన్సిల్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు.వాస్తవానికి ఎమ్మెల్యే మున్సిపాలిటీకి అఫిషియో మెంబరుగా వ్యవహరిస్తారని ఆయనకు కనీసం గౌరవం ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.20 వార్డు కౌన్సిలర్ పచ్చిపాల తులసి రామకృష్ణ కౌన్సిల్ సమావేశాలు కేవలం స్నాక్స్,టీలు తాగడానికే పరిమతవుతోం దని ఆగ్రహం వ్యక్తం చేయడాన్ని ఆయన సమర్థించారు.ఆమె చక్కగా స్పందించారని ప్రశంసించారు.ప్రస్తుతం



వర్షాలు కురుస్తున్నాయని,దోమలు బాగా వృద్ధి చెంది అంటువ్యాధులు ప్రబలుతున్నాయని,దీనిపై కౌన్సిల్ స్పందించకపోడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కౌన్సిల్ స్పందించి,ఎమ్మెల్యేని సమన్వయం చేసుకొని పట్టణ అభివృద్ధికి చొరవ చూపాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామచంద్ర నాయుడు,రెడ్డప్ప,రమణ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఊరట



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల వస్తువులకు జిఎస్టి తగ్గించడంతో పేద ప్రజలకు పోరాట లభించినట్లు అయిందని ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలో జిఎస్టి తగ్గింపు ఫలాలు పేదలందరికీ వర్తించేలా అందరికీ తెలియజేయడానికిజీఎస్టీర్యాలీనినిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తగ్గించిన జిఎస్టి పలాల వల్ల ప్రతి పేద మధ్యతరగతి కుటుంబానికి ఎడాదికి15000అవుతుందని పేర్కొన్నారు. ద్వారా ప్రయాణించేమం ప్రజల జీవన విధానం మెరుగుపడతాయని తెలిపారు. జిఎస్టి తగ్గింపు వల్ల ప్రజల ఆర్థిక అభివృద్ధి చందనంతోపాటు మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను సద్వినియోగం చేసుకోండి



**పీలేరు మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని 17వ వార్డు ఇంచార్జ్,టిడిపి సీనియర్ లీడర్ , మండల మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ మోదీన్ బాషా బుజ్జు అన్నారు. బుధవారం ఉదయం ఏడు గంటలకే పీలేరు టౌన్, కడియాల వీధి అత్తార్ వీధి, గాంధీ రోడ్ ,బ్రాహ్మణ వీధిలో లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశామని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటోతారీఖున కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంజూరు చేస్తున్నదని అన్నారు. లబ్ధిదారులందరూ పింఛన్ సొమ్మును తమ వ్యక్తిగత కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేసుకొని ఆర్థిక బాధల నుండి విముక్తి పొందాలని కోరారు. విజయదశమి దేవి నవరాత్రులు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన తెలిపారు.

# జీఎస్టీ పై పెన్షన్ దారులకు అవగాహన కల్పించిన సర్వేయర్

**పీలేరు మేజర్‌న్యూస్** : పీలేరు పంచాయతీ పరిధిలోని ఐదవ సచివాలయం జెకె కాలనీ వద్ద సర్వేయర్ గా పనిచేస్తున్న రమేష్ బాబు పెన్షన్ దారులకు జనరల్ సేల్స్ టాక్స్ పై అవగాహన కల్పించారు. బుధవారం ఉదయం పెద్ద మసీదు వీధి పాలాల వారి వీధి లో పెన్షన్లను పంపిణీ చేసిన తర్వాత వారితో మాట్లాడుతూ గత నెల 22వ తేదీ నుండి జీఎస్టీ ని ఎన్డీఏ ప్రభుత్వం భారీగా తగ్గించిందని చిల్లర అంగళ్ళలో రోజువారి నిత్యవసర సరుకులను కొనుగోలు చేసేవారిపై18శాతంజీఎస్టీవసూలుచేసేవారనిప్రస్తుతం ఐదు శాతం మాత్రమే వసూలు చేస్తున్నారని దీనివలన నూటికి 13 రూపాయలు ఆదా అవుతున్నదని ఆయనతెలిపారు.ఆరోగ్యంజీవితబీమాలపైపూర్తిశాతం తగ్గింపు ఉందని వినియోగదారులుసరుకులుతీసుకునేటప్పుడువ్యాపారస్తులు మాత్రం ఈ విషయాన్ని చెప్పరని మీరు కచ్చితంగా జీఎస్టీ ఎంత తగ్గించారని అడిగి కొనుగోలు చేయాలనివ్యవసాయరైతులుట్రాక్టర్ ,రోటవేటర్ భారీ తగ్గింపు ఉందని బిల్డింగ్ మెటీరియల్‌సిమెంటుస్టీలుపైకూడా13శాతంజీఎస్టీ తగ్గించిందనిఈవిష యాన్ని పెన్షన్‌దారులైన మీరు అందరికీ తెలియజేయాలనిరమేష్ బాబు తెలిపారు.



## శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సువాసిని బాలా పూజ



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక బాలాలయంలో శరన్నవ మహా రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య మహిళా మండలి వాకచర్ల అనురాధ ఆధ్వర్యంలో సువాసిని పూజ, బాల పూజ ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యుల చే ఈ కార్యక్రమం నిర్వహించబడినది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆర్యవైశ్య మహిళలు అందరూ పాల్గొనడం జరిగినది.

## ఖడ్గమాలదేవి అలంకరణలో అమ్మవారు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో బుధవారం 10వ రోజు దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక పిటీఎం రోడ్డులో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో అమ్మ వారికి ఖడ్గమాలదేవి అలంకరణలో అమ్మవారు మరియు కుంకుమార్చనతో ప్రత్యేక అలం కరణగా చేసి ప్రత్యేక పూజలు జరి పారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్య క్రమంలోఆర్యవైశ్యకుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విజయదశమి పండుగను పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముక్కారూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గ ఐదు మండలాల ప్రజలకు విజయదశమి పురస్కరించుకొని ప్రతి ఒక మండల నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు దసరా సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ప్రతి ఒక్కరు పండగను ఆనంద ఉత్సాహాలతో జరుపుకోవాలని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, సతీమణి వరలక్ష్మి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలాల్లోని పంచాయతీలోని ప్రతి ఒక్కరు కూడా ఆనందంగా, ఇక్కట్లకు గురికాకుండా పండుగను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, నవరాత్రులలో భాగంగా 11 అవతారాలలో ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారిని పూజించుకోవాలని అలాగే ప్రతి ఒక్క గ్రామంలోనూ ఎవరు ఇబ్బందులు పడకుండా పండుగను జరుపుకోవాలని టిడిపి ఇంచార్జీ ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు నియోజకవర్గ ప్రజలకు సూచించారు. పండుగ దినాన ఎటువంటి దుష్పర్యలకు పాల్పడకుండా ఆనందోత్యాలతో విజయ దశమి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని నిదానమే ప్రధానం అన్న సూత్రం పాటించాలని ఆయన అన్నారు. ఏ మండలంలోనైనా ఆపశృతి జరగకుండా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నిలువరించాలని ఆయన వారికి తెలిపారు. ఏ విషయంలోనైనా పండుగ దినం సందర్భంగా సాంప్రదాయంగా జరపాలని ఆయన అన్నారు. గతంలో కాకుండా 2025 సంవత్సరంలో ప్రశాంతంగా పండుగను జరుపు కోవాలని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి తెలియజేస్తున్నారు.

## జీఎస్టీ తగ్గింపుపై రైతులుకు అవగాహన



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట మండల కేంద్రంలోని పోలి గ్రామపంచాయతీలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారి నాగలక్ష్మి ఆధ్వర్యంలో రైతులకు జీఎస్టీ 2.0 తగ్గింపు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు ట్రాక్టర్లు, టైర్లు మరియు విడిభాగాలపై జీఎస్టిని తగ్గించడం వల్ల వ్యవసాయ కార్యకలాపాల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది అని తెలిపారు. ఆధునిక వ్యవసాయం హార్వెస్టర్లు, భూమిని సిద్ధం చేసే యంత్రాలు మరియు నీటి పారుదల ఉపకరణాలు ఇప్పుడు మరింత సరసమైన ధరలకే లభ్యమవుతున్నాయి అని తెలిపారు. డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ల వ్యవస్థపై 5% జీఎస్టీ నీటిని సమర్థవంతంగా ఉపయోగించడానికి ప్రోత్సహిస్తుంది. అలాగే ఆరు లక్షల ట్రాక్టర్ మీద ఇప్పుడు 42 వేల రూపాయలు ఆదా అవుతుంది అని తెలిపారు. ట్రాక్టర్ల పై 12% నుండి 5% జీఎస్టి తగ్గింది అలాగే ట్రాక్టర్ విడిభాగాలు టైర్లు, హైడ్రాలిక్ పంపులపై కూడా 18% నుంచి 5%కి జీఎస్టీ తగ్గిందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజంపేట డివిజన్ శివశంకర్ మాట్లాడుతూ రైతులు ఈ తగ్గినటువంటి జీఎస్టీని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. అలాగే నిత్యవసర సరుకులపై కూడా జీఎస్టీ తగ్గిందని తెలిపారు. డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్, రాయచోటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా ఏదైనా వస్తువుల పైన జిఎస్టి పాత రేట్లతోనే అమ్ముతూ ఉంటే ఎక్కడైనా తమకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీ పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా నిలిచేందుకే డిజిటల్ బుక్

**– మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** వైసీపీ కార్యకర్తలకు అండగా నిలిచేందుకే వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ నో ఏర్పాటు చేశారని వైసీపీ పీఏసీ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు.బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన డిజిటల్ బుక్ పోస్టర్లతో ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రెడ్ బుక్ పేరిట వైసీపీ నాయకులు కార్యకర్తలపై తప్పుడు కేసులు ,అరా చకాలు, వేధింపులు ఎక్కువైపో యాయని,వైసీపీ నాయకులు, కార్యకర్తలను వేధిం చడమే అజెండాగా కూటమి పాలన సాగుతోంది తప్ప ప్రజల సంక్షేమాన్ని, గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు.వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించిన డిజిటల్ బుక్ కార్యకర్తలకు శ్రీరామ రక్షగా ఉంటుందన్నారు.కూటమి ప్రభుత్వం,పాలకుల ద్వారా వేధింపులు,అన్యాయాలకు గురైన వారు క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ బుక్ లో తమకు జరిగిన అన్యాయాన్ని నమోదు చేయాలని,దీనిపై ప్రభుత్వం వచ్చిన తర్వాత వేధించిన వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయడం జరుగు తుందన్నారు.వేధింపులకు గురి చేసిన వారు ఎంతటి వారైనా,ఎక్కడున్నా తప్పిం చుకో లేరని,మూల్యం చెల్లించుకోవాల్సిందేనన్నారు. కూటమిప్రభుత్వ పాలన పట్ల ఏడాదిన్నర కాలానికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి నెలకొందని, వైసీపీకార్యకర్తలుఎప్పటికప్పుడు కూటమి పాలకుల వైఫల్యాలను ఎండగట్టాల న్నారు.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు నీళ్ల భాస్కర్,పులి శివారెడ్డి, అబ్దుల్ కలీమ్,కువైట్ ఇబ్రహీం, చంద్ర,విశ్వనాథ్, చలపతి,సురేష్ కుమార్ రెడ్డి,రాజబాబు, సతీష్, యూసఫ్,అమిన్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డిని కలిసిన నిస్సార్ అహమ్మద్,వైసీపీ నేతలు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బెయిల్ పై విడుదలై తిరుపతి చేరుకున్న సందర్భంలో బుధవారం మదనపల్లె నుంచి నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో పెద్ద సంఖ్యలో మిథున్ రెడ్డిని కలిశారు.నిస్సార్ అహమ్మద్ మర్యాద పూర్వకంగా కలిసి యోగక్షేమాలు తెలుసుకుని పుష్పగుచ్చం అందించారు.ఎంపి మిథున్ రెడ్డి నిస్సార్ అహమ్మదును ఆత్మీ యంగా పలకరించారు.అనంతరం నిస్సార్ అహమ్మద్ మీడియాతో మాటా డుతూ చంద్రబాబునాయుడు కుట్రలకు,తప్పుడు కేసులలో అన్యాయంగా రాజమండ్రి సెంట్రల్ జైలులో 71 రోజులు గడపడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా చివరికి ధర్మమే గెలిచిందన్నారు.మిథున్ రెడ్డి నిజాయితీ గల రాజకీయ నాయకడని రుజువైందన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు శీలం రమేష్,వీఎస్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,అనంత మునిశేఖర్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ చొరవతో స్వదేశానికి చేరుకున్న మహిళ

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని నాయనచెరువు పల్లి పంచాయతీ పోకనాటివారిపల్లికి చెందిన బత్తల నాగవేణి కువైట్లో అనారోగ్యంతో బాధపడుతూ పంపిన వీడియోను సుమన్ టీవీ ప్రచారం చేసింది. వీడియో చూసి వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి బాధితురాలు సోదరుడు హరీ ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ములకలచెరువు ఎస్సై నరసింహుడు సంబంధిత ఏజెంట్లను పిలిపించి వారిని విచారించి అధికారులతో సమన్వయం చేసుకొని బాధితురాలని సురక్షితంగా స్వదేశానికి రప్పించారు. తనను స్వదేశానికి తీసుకొచ్చేందుకు సహకరించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి మరియు పోలీస్ సిబ్బందికి సుమన్ టీవీ యాజమాన్యానికి యాంకర్ విజయ్ కుమార్ కు బాధితురాలు నాగవేణి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## రెండు లక్షలు ఇన్సూరెన్స్ నగదు అందజేత



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** మండలంలోని నూలువీడు పంచాయతీ కేంద్రంలోఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ శాఖ రెండు లక్షలు ఇన్సూరెన్స్ నగదును అందజేసినట్లు బ్యాంకు మేనేజర్ రమేష్ బాబు పేర్కొన్నారు. ఆయన కథన మేరకు యువరాల్లోకి వెళితే చీమలు చెరువు పల్లె పంచాయతీ కమలమారికి చెందిన ఎద్దుల చంద్రయ్య గత కొన్ని రోజుల క్రితం మరణించాడని అతనికి నూలివీడులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నందు అకౌంట్ కలదని ఇతనికి పీఎంజే జేబి వై పథకం కింద ఇన్సూరెన్స్ కలదని పేర్కొన్నారు. ఇతను మరణించిన తర్వాత అతని కుమారుడు నామిని అయిన ఎద్దుల రెడ్డప్పకు రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ నగదును అంద జేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ టి రాజా బీసీలు సురేష్,బ్యాంకుసిబ్బంది శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నూలుబడి శాఖ ఆధ్వర్యంలో 2 లక్షల రూపాయలు నగదు చెక్కును అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆదేశానుసారం వీఆర్వో ఈశ్వరయ్య సచివాలయ సిబ్బందితో సమన్వయించి రైల్వే కోడూరు మండలంలోని జగడం పల్లి బాలాజీ నగర్ పరిధిలో ఉన్న పెన్షన్ దారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందజేయడం జరిగింది. సయ్యద్ మెహతాజ్ బేగంతెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి.ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.



## ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన మైనారిటీ నాయకులు



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్** : పీలేరు నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకులుబుధవారం ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిశారు.అక్రమ మద్యం కేసులో బెయిల్ పై విడుదలైన నేపథ్యంలో తిరుపతికి వచ్చిన ఎంపీ మిథున్ రెడ్డినిరాష్ట్రఉర్దూఅకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ ఖలీమ్,మైనారిటీ నాయకులు మహమ్మద్ అలీ,జాకీర్ తదితరులు కలిసి సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగావారుమాట్లాడుతూజగనన్నఆశయాలసాధన కోసం అంకితభావం తోకృషి చేస్తామని,పెద్దిరెడ్డి కుటుంబం అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన మదనపల్లె వైకాపా నేతలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్** :ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ మంజూరై జైలు నుండి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విడుదలై బుధవారం తిరుపతికి విచ్చేశారు. ఈ నేపథ్యంలో మదనపల్లి నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఎంపీని కలవడానికి వెళ్లారు.వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,మదనపల్లి మండల వైకాపా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లె మహేష్ బాబు,మాజీ సైనికులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి తదితరులు ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డిని రాజకీయంగాదెబ్బతీయడానికేఏపీలిక్కర్‌స్కాంలోతప్పుడు కేసులు బనాయించిందన్నారు.ఎంపీపై ఉన్న ప్రజాభిమానం,వైసిపి నేతల ప్రార్ధనల ముందు తప్పుడు కేసులునిలబడలేదన్నారు.ప్రస్తుతరాజకీయాలలోపెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంతప్రజాదరణ ఉందని,కూటమి నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ప్రజాభిమానం నుండి దూరం చేయలేరన్నారు.ఎంపీ మిథున్ రెడ్డి తిరిగి ప్రజాసేవకు పునరంకితమవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు.



## దుర్గమ్మా...ప్రజలపై నీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలమ్మా

– చేనేత కార్మిక నాయకులు పురుం సహదేవ ఆకాంక్ష



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : దుర్గామాత ఆశీస్సులతో చేనేత రంగం అభివృద్ధి పథంలో పయనించాలని చేనేత కార్మిక నాయకుడు పురుం సహదేవ పేర్కొన్నారు.బుధవారం రామిరెడ్డి లే అవుట్ వినాయక స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతను స్థానిక ఆహ్వానం మేరకు ఆయన దర్శించు కున్నారు.ఈ సందర్భంగా పురుం సహదేవ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలంతా ఆధ్యాత్మికతని పెంపొందించు కోవాలన్నారు.ప్రతి ఏడాది మదనపల్లి పట్టణంలో దసరా ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించు కుంటారన్నారు.అమ్మవారి విగ్రహాల వద్ద పొట్టేళ్లను బలి ఇచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటారన్నారు.ఈ ఏడాది అమ్మవారి కృపాక టాక్షాలతో చేనేత కార్మికులు,రైతన్నలు ఆర్థికంగా అభివృద్ధి సాధించా లని,తద్వారా ప్రతి ఇంటఆనందంవెల్లివిరియాలనిఆకాంక్షించారు.భవిష్యత్తులోపర్వదినాల నిర్వహణకుతనవంతుసహాయ,సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుండా ప్రవేశం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకడూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి బాలాలయంలో సాయంత్రం నాలుగు గంటలకు ఆర్యవైశ్యులచే ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుండా ప్రవేశం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ గుండా ప్రవేశంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరుగుండ ప్రవేశం చేయడం జరిగినది.. ఎందువలనంటే ఈ నవరాత్రులలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారినీ నియమ నిష్టలతో ఎవరైతే అమ్మవారిని పూజిస్తారు వారికి కోరిన కోరికలు తీర్చే తల్లిగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు కోరిన కోరికలు ప్రసాదిస్తానని నమ్మకం అంతేకాకుండా ఈ నవరాత్రుల్లో మాత్రమే ఈ గుండ ప్రవేశం కార్యక్రమం చేయడం జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిశెట్టి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం చూడడానికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా తండోపతండాలుగా రావడం జరిగినది.



